# అమ్మవారికి బోనం..

- ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- బోనాలు సమర్పించి.. మొక్కులు చెల్లింపు..
- ఆకట్టుకున్న శివసత్తులు, పోతరాజుల విన్యాసాలు ..
- అమ్మవారిని దర్శించుకున్న మంత్రి సీతక్క, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, ఎంపీ ఈటల, కార్పొరేటర్లు, భక్తులు



మన్సూరాబాద్ సీఆర్ ఎన్‌క్లేవ్‌లోని పోచమ్మ దేవాలయంలో బోనం సమర్పించేందుకు బారులుతీరిన భక్తులు

ఎల్బీనగర్, మహేశ్వరం, మలక్‌పేట జోన్‌ల బృందం, జూలై 28: ఆషాఢమాసం బోనాల ఉత్సవాలను ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎల్బీనగర్, మహేశ్వరం, మలక్‌పేట నియోజకవర్గాల పరిధిలోని అమ్మవారి ఆలయాలకు తెల్లవారు జాము నుంచే భక్తులు పోటెత్తారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారికి బోనాలు సమర్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీలు అన్ని ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం పలు ఆలయాల వద్ద అన్నప్రసాద వితరణ చేపట్టారు.

- కొత్తపేట డివిజన్, మోహన్‌నగర్ ప్రజయ్‌నివాస్ ఫేజ్ 1, జనప్రియ క్వార్టర్స్, ఆర్‌బీఐ కాలనీల్లో ఆషాఢం అమ్మవారి బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు.
- దిల్‌సుఖ్‌నగర్‌లోని కనకదుర్గా దేవాలయం, చైతన్యపురిలోని శ్రీ పోచమ్మ, మైసమ్మ దేవాలయాలల్లో మహిళలు బోనాలు సమర్పించారు.
- : మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని మీర్‌పేట, బడంగ్‌పేట, నాదర్‌గుల్, కుర్మల్‌గూడ, జిల్లెలగూడ, తదితర ప్రాంతాల్లో బోనాల ఉత్సవాలు నిర్వహించారు. బోనాల ఉత్సవాలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. మీర్‌పేట కట్టమైసమ్మ దేవాలయంలో, మీర్‌పేట పాత గ్రామంలో జరిగిన బోనాల ఉత్సవాల్లో ఆమె పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం మామిడిపల్లిలో బొడ్రాయి పండుగకు హజరైయారు.
- బడంగ్‌పేట 28వ డివిజన్‌లో కార్పొరేటర్ సూర్ణ గంటి అర్జున్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్‌రెడ్డి, కామేశ్‌రెడ్డి, కార్పొరేటర్ నవీన్‌గౌడ్, దిండు భూపేశ్ గౌడ్, శ్రీను నాయక్, పల్లె పాండు గౌడ్ ఉన్నారు.
- **చంపాపేట :** చంపాపేటలోని ఎర్ర పోచమ్మ, నల్ల పోచమ్మ అమ్మవార్ల బోనాల జాతరకు మాల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ హాజరై అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ పాలక మండలి సభ్యులు, పలు పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.
- **మన్సూరాబాద్ :** మన్సూరాబాద్ డివిజన్ సీఆర్ ఎన్‌క్లేవ్ లోని స్వయంభూ పోచమ్మ దేవాలయానికి ఆదివారం తెల్లవారు జాము నుంచే భక్తులు పోటెత్తారు. మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ పోచమ్మ దేవాలయానికి విచ్చేసి పూజలు నిర్వహించారు. మాజీ కార్పొరేటర్, ఆలయ కమిటీ చైర్మన్ కొప్పుల విఠల్‌రెడ్డి ఎంపీని సన్మానించారు.
- **సైదాబాద్ :** సైదాబాద్, ఐఎస్ సదన్, అక్బర్‌బాగ్ డివిజన్ల పరిధిలో మహంకాళి బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగా యి. విష్ణునగర్ నల్లపోచమ్మ ఆలయంలో అమ్మవారికి బోనాలు సమర్పించారు.అనంతరం అమ్మవారి ఘటాల, ఫలహార బండ్ల ఊరేగింపు, ఆర్కెస్ట్రా , పోతురాజుల విన్యాస్యాలు నిర్వహించారు. మనోహార్‌నగర్ కాలనీలోని అమ్మవారి ఆలయంలో ఐఎస్ సదన్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ స్వప్న సుందర్ రెడ్డి అమ్మవారికి బోనం సమర్పించారు. యాకుత్‌పురా నియోజకవర్గం బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి సామ సుందర్‌రెడ్డి, భాస్కర్ రెడ్డి, కార్తిక్, శివకుమార్ పాల్గొన్నారు.
- **మాదన్నపేట :** సౌత్ ఈస్ట్ ఏసీపీ వెంకన్న మాదన్నపేటలోని నల్లపోచమ్మ దేవాలయం అమ్మవారికి పట్టు వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ తంగెళ్ల సుధీర్, బాబు రావు,ప్రేమ్ కుమార్, జనపాల మధు, పుప్పాల శ్రీనాథ్ , ధరమ్‌కుమార్, మాదన్నపేట సీఐ శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.
- **మలక్‌పేట :** బోనాల ఉత్సవాలను మూసారాంబాగ్, పాత మలక్‌పేట డివిజన్లలో వైభవంగా నిర్వహించారు. మూసారాంబాగ్ సాయినగర్ పోచమ్మ దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ బండి అనిల్‌కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలకు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, బీజేపీ భాగ్యనగర జిల్లా ప్రధాన కార్యదర్శి సందడి సురేందర్‌రెడ్డి, కోశాధికారి తుమ్మలపల్లి రమేశ్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మదుసూధన్‌రెడ్డిలు హాజరయ్యారు. అలాగే..శ్రీపురం కాలనీలోని నల్ల పోచమ్మ దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ సబ్బి నరహరిరావు, సభ్యుల ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు. మూసారాంబాగ్ బస్తీలోని దుర్గా రాజరాజేశ్వరీ(త్రిశక్తి )దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ జూకంటి యాదగిరి, ప్రధాన కార్యదర్శి కాటపల్లి రాజేశ్వర్‌రావుల ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలను నిర్వహించారు. ఫ్రెండ్స్ కాలనీ, వడ్డెర బస్తీలోని బంగారు మైసమ్మ ఆలయలో బోనాలు ఘనంగా జరిగాయి. ఆలయకమిటీ అధ్యక్షుడు లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ పాల్గొన్నారు.



మీర్‌పేటలో అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి , ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, తదితరులు



విష్ణునగర్ నల్లపోచమ్మ ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ కడారి భిక్షపతి యాదవ్, తదితరులు



దిల్‌షుఖ్‌నగర్ కనకదుర్గా దేవాలయంలో బీఆర్‌ఎస్ నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధులు



మనోహార్‌కాలనీలో బోనంతో మాజీ కార్పొరేటర్ సామ స్వప్న సుందర్ రెడ్డి, సామ సుందర్ రెడ్డి , తదితరులు



మన్సూరాబాద్ సీఆర్ ఎన్‌క్లేవ్‌లోని పోచమ్మ దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి , తదితరులు



చంపాపేట పోచమ్మ బోనాల ఉత్సవాలకు హాజరైన ఎంపీ ఈటల రాజేందర్, తదితరులు



మాదన్నపేటలోని నల్లపోచమ్మ దేవాలయంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు అందజేస్తున్న ఏసీపీ వెంకన్న ,సీఐ శ్రీనివాస్



ముస్తాబైయిన అమ్మవారు



బడంగ్‌పేటలో అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ సూర్ణ గంటి అర్జున్, తదితరులు



ఇంద్రానగర్‌లోని నల్లపోచమ్మ దేవాలయంలో ఆలయకమిటీ అధ్యక్షురాలు భవానీ , కాలనీ సంక్షేమ సంఘ నేత చందు



జడ్జెస్‌కాలనీ ఫేజ్-1లోని పోచమ్మ దేవాలయంలో ఆలయ కమిటీ ప్రతినిధులు

## ఘనంగా డాక్టర్ ఆర్‌వీ తమ్‌హంకర్ జయంతి వేడుకలు



తమ్‌హంకర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సీఎండీ డాక్టర్ సంజయ్‌కుమార్ ఝా

సైదాబాద్, జూలై 28 : కంచన్‌బాగ్‌లోని మిశ్రాధాతు నిగమ్ లిమిడెడ్ (మిధాని) వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ ఆర్‌వీ తమ్‌హంకర్ 107వ జయంతి వేడుకలను పురస్కరించుకొని రెండు రోజులపాటు సంస్మరణ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా ఆదివారం మిధాని సీఎండీ డాక్టర్ సంజయ్‌కుమార్ ఝా, ఫైనాన్స్ డైరెక్టర్ ఎన్. గౌరీ శంకర్‌రావు, ప్రొడెక్షన్, మార్కెటింగ్ డైరెక్టర్ మత్తుకుమార్, మిధాని గుర్తింపు సంఘం అధ్యక్షుడు నారాయణరావు, మిధాని ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. ద్వివేది, రాములునా యక్‌లు పాల్గొని తమ్‌హంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మిధాని సీఎండీ డాక్టర్ సంజయ్‌కుమార్ ఝా మాట్లాడుతూ.. డాక్టర్ తమ్‌హంకర్ .. శాస్త్ర సాంకేతిక రంగంలో కొత్త పరిశోధన, వినూత్న పనిని ప్రోత్సహిస్తూ అనేక నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చూట్టారని పేర్కొన్నారు. డాక్టర్ తమ్‌హంకర్ పేరిట ఏర్పాటు చేసిన తమ్‌హంకర్ టోఫ్రిని పునఃప్రారంభిస్తున్నట్లుగా సీఎండీ ప్రకటించారు. మిధాని సంస్థ శాస్త్రవేత్తలు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలి ..





ప్రతి విద్యార్థి ఉందాగా ఉన్నత చదువులు చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని లంభాసింగ్ సినిమా హీరో జై భారత్‌రాజ్ అన్నారు. శనివారం రాత్రి చంపాపేట లక్ష్మి గార్డెన్‌లో నిర్వహించిన కర్మన్‌ఘాట్ ఆల్ఫోర్స్ జూనియర్ కాలేజీ ఫ్రెషర్స్ డే ఉత్సవాల సందడిలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతికి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డి , విద్యార్థుల తల్లిదండ్రులు, కాలేజీ ప్రిన్సిపాల్ సరితారెడ్డి, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు. – చంపాపేట, జూలై 28

## అనాథ ఆశ్రమాలకు అండగా లయన్స్ క్లబ్



అనాథ ఆశ్రమాలకు నిత్యావసరాలు, దుప్పట్లు అందజేసిన లయన్స్ క్లబ్ నిర్వాహకులు

చంపాపేట, జూలై 28 : అనాథ ఆశ్రమాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమన్‌గల్ అండగా నిలుస్తుందని క్లబ్ అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డి అన్నారు. ఈ మేరకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమన్‌గల్, హైదరాబాద్ సెంచరీయల్ క్లబ్ ఆధ్వర్యంలో ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని కారుణ్య సింధు, వైదేహి అనాథ ఆశ్రమాల్లోని అనాథ విద్యార్థులకు ఉచితంగా ఆశ్రమాల నిర్వాహకుడు మురళి సమక్షంలో నిత్యావసర సరుకులు, దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...వృద్ధులకు, అనాథలకు, నిరుపేదలకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమన్‌గల్ అండగా నిలుస్తుందని అన్నారు. అన్ని నియోజకవర్గాల పరిధిల్లో లయన్స్ క్లబ్ సహకారంతో కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ రామ్‌రెడ్డి, ప్రతినిధులు జూలూరి రమేశ్, బండేల రాంచంద్రారెడ్డి, క్లబ్ పీఆర్‌ఓ పాషా, తదితరులు పాల్గొన్నారు.


## బోనాల ఉత్సవాలు..




శ్రీపురం కాలనీలోని నల్ల పోచమ్మ దేవాలయంలో పూజలు చేస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ సబ్బి నరహరిరావు



దుర్గా రాజరాజేశ్వరీ(త్రిశక్తి )దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ జూకంటి యాదగిరి, ప్రధాన కార్యదర్శి కాటపల్లి రాజేశ్వర్‌రావు, సభ్యులు



సాయినగర్ పోచమ్మ దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ బండి అనిల్‌కుమార్, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి



వడ్డెరబస్తీలోని బంగారు మైసమ్మ దేవాలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, సభ్యులు యాదయ్య, నాగయ్య,రాజు, బాలకృష్ణ



బోనాల ఉత్సవాలకు హాజరైన ఎంపీ ఈటల రాజేందర్‌ను సన్మానిస్తున్న భాగ్యనగర జిల్లా కోశాధికారి తుమ్మలపల్లి రమేశ్‌రెడ్డి





ఖిల్లా మైసమ్మ దేవాలయ బోనాల ఉత్సవాల్లో మంత్రి సీతక్క , ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి , తదితరులు

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాల ఉత్సవాలు

### మంత్రి సీతక్క


ఆర్కేపురం, జూలై 28: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు ప్రతీక బోనాల ఉత్సవాలని స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం ఆర్కేపురం డివిజన్‌లోని ఖిల్లా మైసమ్మ దేవాలయంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించిందన్నారు. రానున్న రోజుల్లో ఆలయాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పున్న గణేశ్, గోపాల్‌రెడ్డి, రమేశ్, లింగస్వామి, యాదవరెడ్డి, జ్ఞానేశ్వర్, తదితరులు ఉన్నారు.

అలాగే.. మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ఖిల్లా మైసమ్మ దేవాలయ బోనాల ఉత్సవాలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత ఉమ్మడి ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోని దేవాలయాలను మాజీ సీఎం కేసీఆర్ నేతృత్వంలో పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని మతాల పండుగలలను అధికారికంగా నిర్వహించడంతో పాటు పెద్ద ఎత్తున నిధులు కేటాయించిందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేశ్, ఆలయ మాజీ చైర్మన్ గొడుగు శ్రీనివాస్, నాయకులు న్యాలకొండ శ్రీనివాస్‌రెడ్డి, కొండ్ర శ్రీనివాస్, పెంబర్తి శ్రీనివాస్, జై శ్రీమన్నారాయణ, కంచర్ల శేఖర్, శ్యామ్‌గుప్తా, సిద్ధగోని వెంకటేశ్‌గౌడ్, లోకసాని కొండ్‌రెడ్డి, సాజిద్, మంత్రి రవీందర్‌రావు, అనురాధ, స్వప్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





అమ్మవారికి బోనం సమర్పించడానికి వస్తున్న చిన్నారులు



బోనాల ఉత్సవాలకు హాజరైన సీనియర్ నాయకుడు బొక్క గోవర్ధన్‌రెడ్డిని సన్మానిస్తున్న పోచమ్మ దేవాలయకమిటీ సభ్యులు అమిత్‌కుమార్ ముదిరాజ్, తదితరులు



## శాకంబరిదేవిగా అమ్మవారు..

ఆర్కేపురం, జూలై 28 : ఆర్కేపురం డివిజన్‌లోని కుర్తాళ పీఠం శ్రీ వారాహి సమేత శ్రీ ప్రత్యంగిరా పరమేశ్వరి దేవాలయంలో ఆషాఢ మాసం సందర్భంగా ఆదివారం అమ్మవార్లకు శాకంబరి అలంకరణ సేవ నిర్వహించారు. వివిధ రకాల కూరగాయలతో ఆలయాన్ని అలంకరించారు. మహేశ్వరం నియోజకవర్గం బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ హాజరై అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్.. అరవింద్‌శర్మను శాలువాతో సత్కరించి అమ్మవారి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో విఠల్‌శర్మ, సంపత్, అరుణ, రాజేశ్వరి, హేమ, సాయికుమార్‌శర్మ, న్యాలకొండ శ్రీనివాస్‌రెడ్డి, పెంబర్తి శ్రీనివాస్, జై శ్రీమన్నారాయణ తదితరులు ఉన్నారు.

**PUBLIC NOTICE**

The General Public are hereby informed that, My Client Sri Marna Sai Ratna Kishore S/o. Late Satyanarayana, aged about 30 yrs Occ: Pvt, employee, R/o. H.No. 29-9SP, Sri Nilaya Township, Road No.1, Badangpet, Balapur Mandal, Ranga Reddy District, Intending to purchase the below mentioned schedule of house property from its owners 1. Smt. Avula Sri Laxmi, w/o late Avula Mogulal R/o. H. No. 1-4, Dhararam Lingal, Mahaboob Nagar Dist., 2. Sri. Avula Raju S/o late Mogulal, R/o H. No. 296/A, Sri Nilaya town ship, Road No.6, Badangpet, Balapur Mandal, Ranga Reddy Dist. 3. Sri. Avula Bhaskar S/o late Mogulal, R/o. H.No.1-4, Dhararam Lingal, Mahaboob Nagar Dist., 4. Sri. Avula Lalu S/o late Mogulal R/o. H. No. 1-4, Dhararam Lingal, Mahaboob Nagar Dist., 5. Sri. Avula Pavan S/o Late Mogulal, R/o H. No. 296/A, Sri Nilaya town ship, Road No.6, Badangpet, Balapur Mandal, Ranga Reddy Dist., 6. Sri. Avula Shiva S/o Late Mogulal, R/o H.No. 296/A, Sri Nilaya town ship, Road No.6, Badangpet, Balapur Mandal, Ranga Reddy Dist. ( the above 1 to 6 are the legal heirs of late Mogulal who is the Original owner of the schedule house property, vide Sale deed no. 11314/2003, book-I, dated. 16-09-2003, at SRO Champapet, R.R. Dist.) for valuable sale consideration.

If anybody having any objection, claim, interest or any dispute for the above intended sale transaction, he/she/they may contact the undersigned with the documentary proof sustaining his/her/their objections/claims/details of disputes within (15) days from the date this publication, failing which my client will proceed to complete the sale transaction with the above named legal heirs of late Mogulal, as if there are no third party claims/disputes in respect of the schedule property and thereafter no objections/ disputes/ claims will be entertained.

**SCHEDULE OF PROPERTY**

All that piece and parcel of House No. 29-296/A, Plot No. 296/A, admeasuring 100 Sq. yards, having Ground floor, in Sy No. 88, Situated at Sri Nilaya Township, Badangpet Village, Balapur Mandal, Ranga Reddy dist., Telangana, under Badangpet Municipal Corporation and bounded by; North: Plot No. 296/B, South: Plot No. 295/B, East: 30' wide Road, West: Plot No. 282/C.

Place: Hyderabad,

Sd/- **BALAKRISHNA UPPUNANTHALA**
Advocate
1st Floor, Trendz Orbit, Plot No.127, Lumbini Enclave, Gachibowli, Hyderabad. **Cell No. 9177952356.**